కల్పవృక్ష వాహనంపై
శ్రీ ప్రసన్న వేంకటేశ్వరుడు



Truth of News
RNI NO : APTEL/25/A0239
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్



IRS PUBLICATIONS
irspublications12@gmail.com




సంపుటి: 01 | సంచిక : 17 | ప్రచురణ : చిత్తూరు | బుధవారం 11 జూన్ 2025 | పేజీలు : 08 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi


# తుపాను ముప్పు తప్పించడమే లక్ష్యం

- ఖరీఫ్‌కు ముందుగానే సాగునీరు
- వ్యవసాయశాఖపై సమీక్షలో సిఎం చంద్రబాబు



**అమరావతి - సూర్యవాస్తవం, జూన్ 10:** ఖరీఫ్ పంటకు ముందుగానే సాగునీరు అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయడు ఆదేశించారు. వ్యవసాయశాఖపై మంగళవారం ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుపాను బారి నుండి ఖరీఫ్ పంటను కాపాడుకునేలా నీటి విడుదల ఉండాలని చెప్పారు. ముందుగా నీరు ఇస్తే పంటలు మందుగానే చేతికొస్తాయని, ఫలితంగా తుపాన్ల వల్ల పంటనష్టం తప్పుతుందని సిఎం అన్నారు. 365 రోజులు సాగు భూములు పచ్చగా ఉండేలా చూడాలని, దీనికోసం మూడు పంటల విధానం తీసుకురావాలని చెప్పారు. వచ్చే ఏడాది వేసవిలో ఉత్తర కోస్తా, గోదావరి, కృష్ణా డెల్టాల్లో 5 లక్షల ఎకరాల్లో వేసవి పంటలు వేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతపురం వంటి జిల్లాల్లో నాలుగు నెలలు సాగుచేసి ఎనిమిది నెలలు వదిలేస్తున్నారని, దీనివల్ల భూసారం దెబ్బతింటోందని చెప్పారు. వచ్చే వేసవిలో జలవనరుల లభ్యతను దృష్టిలో ఉంచుకుని 141 మండలాల్లో పంటలసాగు జరిగేలా రైతులను సన్నద్ధం చేయాలని పేర్కొన్నారు. వీటిలో 19 మండలాలు రిజర్వాయర్లు, 57 మండలాలు చెరువులు, 65 మండలాలు భూగర్భ జలాలపై ఆధారపడి ఉన్నాయని, వీటిని వినియోగించుకుని దిగుబడులు సాధించాలన్నారు. వరిలో అధిక డిమాండు ఉన్న సన్నరకాలను పండించేలా రైతులను ప్రోత్సాహించాలని చెప్పారు. రైతుకు ఆదాయం పెరిగేలా అధికారుల చర్యలు ఉండాలని వివరించారు. వరిలో అంతర పంటగా గట్లపై కూరగాయలు, పండ్ల మొక్కలు పెంచే విధానాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేయాలని సూచించారు. రైతుల పొలం మధ్యలో వెడల్పుగా అదనపు గట్టు వేసేలా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఈ గట్లను ఉపాధి హామీ నిధులతో ఏర్పాటు చేయాలని సూచించారు, దీంతోపాటు వరిపంటు చుట్టుపక్కల ఆక్వాకల్చర్, హార్టీకల్చర్ సాగయ్యేలా చూడాలని తెలిపారు. ఎరువులు పురుగుమందుల వినియోగాన్ని 35 లక్షల టన్నులకు తగ్గించాలని పేర్కొన్నారు. పల్సెస్, మిల్లెట్స్ సాగు పెరగాలని తెలిపారు. ఈ సీజన్లో రైతులు కోరిన 24 గంటల్లో బ్యాంకులు రుణాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. అధికారులు మాట్లాడుతూ పశ్చిమగోదావరి, ఏలూరు, కోనసీమ, తూర్పు గోదావరి, కాకినాడ, కృష్ణాజిల్లాల్లో భూములకు సాగునీరు ఇప్పటికే విడుదల చేసినట్లు తెలిపారు. జులై మొదటివారంలో గుంటూరు, బాపట్ల, ప్రకాశం జిల్లాలకు నీరు ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని వివరించారు. గత 20 ఏళ్లలో రాష్ట్రం 14 తుఫాన్లు ఎదుర్కొందని, వీటిల్లో ఐదు తుఫాన్లు అక్టోబరులోనూ, ఆరు తుఫాన్లు నవంబరులోనూ, మూడు తుఫాన్లు డిసెంబర్లో ప్రభావం చూపాయని వివరించారు. అక్టోబర్లో వచ్చే తుపాన్లు ఎక్కువగా ఉత్తర కోస్తా, తూర్పుగోదావరి జిల్లాల్లో నష్టం కలిగించాయని వివరాలు సిఎంకు అందించారు.

### 'సుపరిపాలన-స్వర్ణాంధ్ర' పేరుతో రేపు రాష్ట్ర స్థాయి వేడుక
### ఏడాది పాలనపై అమరావతిలో భారీ బహిరంగ సభ

టిడిపి, జనసేన, బిజెపి కూటమి అధికారంలోకి వచ్చి ఈ నెల 12 నాటికి ఏడాది పూర్తి కానుంది. ఈ నేపథ్యంలో అధికారంలోకి వచ్చిన రోజును 'సుపరిపాలన - స్వర్ణాంధ్ర' పేరుతో ప్రభుత్వం రాష్ట్ర పండగగా నిర్ణయించింది. ఈ మేరకు ప్రభుత్వం జిఓ ఆర్‌టి నెంబరు 1137ను మంగళవారం విడుదల చేసింది. అదేరోజు సాయంత్రం ఎంపిలు, ఎమ్మెల్యేలు, అఖిల భారత అధికారులు, హెచ్‌ఒడిలతో కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నెల 12న అమరావతిలో బహిరంగ సభ నిర్వహించేందుకు కూడా ఏర్పాట్లు చేయాలని ఆదేశించింది. ఇదే అంశంపై సిఎం చంద్రబాబు.. ఎంపి, ఎమ్మెల్యేలతో మంగళవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఏడాది పాలనపై బహిరంగ సభలో ప్రభుత్వ అభివృద్ధి పథకాలపై ప్రకటన చేయడంతోపాటు రానున్న నాలుగేళ్ల పాలనా కాలంలో ఎలా ముందుకెళ్లాలనే అంశంపై దిశా నిర్దేశం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఏడాది పాలన కార్యక్రమాల్లో ఎమ్మెల్యేలందనూ తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.

# యోగాతో శారీరక ఆరోగ్యం

## 21న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి : మంత్రి లోకేష్



**విశాఖపట్నం - సూర్యవాస్తవం, జూన్ 10:** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఈ నెల 21న విశాఖపట్నంలో నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర విద్య, ఐటి శాఖా మంత్రి నారా లోకేష్ కోరారు. ఆంధ్రా యూనివర్సిటీలోని సాగరిక కన్వెన్షన్ హాలులో యోగా డే నిర్వహణ ఏర్పాట్లపై ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.. ఒకే ప్రాంతంలో ఐదు లక్షల మందితో నిర్వహించే ఈ కార్యక్రమం ప్రపంచంలోనే అతిపెద్దదిగా చరిత్ర సృష్టించబోతోందని పేర్కొన్నారు. ప్రధాని మోడీ హాజరు కానుండడంతో అధికారులంతా పట్టుదల, క్రమశిక్షణతో పకడ్బందీగా కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. యోగావల్ల ప్రజల మానసిక, శారీరక ఆరోగ్యం బాగుంటుందని ప్రధాని చెప్పారని, దీనిపై ప్రసార మాధ్యమాల్లో విస్తృత ప్రచారం కల్పించాలని కోరారు. ఈ నెల 21న ఆర్‌కె.బీచ్ నుంచి భీమిలి వరకు 26 కిలోమీటర్ల పొడవునా 247 కంపార్ట్‌మెంట్లలో నిర్వహించే ఈ కార్యక్రమానికి వచ్చే ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. ఆ రోజు ఉదయం 6.30గంటలకు ఆర్‌కె.బీచ్ కాళీమాత ఆలయం వద్ద ప్రధాన ప్రాంగణానికి ప్రధాని మోడీ చేరుకుంటారని, అంతకు గంట ముందే ప్రజలంతా ఆయా కంపార్ట్‌మెంట్లకు చేరేలా రవాణా సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. సుదూర ప్రాంతాల్లో వాహనాలను నిలిపివేసి ఇబ్బందులకు గురిచేయకుండా 600 మీటర్లకు మించి ప్రజలను నడిపించకుండా చూడాలన్నారు. ప్రజలను

- మిగతా 2లో..

# ఏపీలో గ్రూప్-1 మెయిన్స్ రిజల్ట్స్ విడుదల?

- ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష ఫలితాలు విడుదల
- మే 3 నుంచి 9 వరకు జరిగిన పరీక్షలు

**అమరావతి- సూర్యవాస్తవం, జూన్ 10:**

ఆంధ్రప్రదేశ్‌లో గ్రూప్-1 సర్వీసుల భర్తీ ప్రక్రియలో కీలక ఘట్టం పూర్తయింది. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల ఫలితాలను మంగళవారం విడుదల చేసింది. ఈ ఏడాది మే నెల 3వ తేదీ నుంచి 9వ తేదీ వరకు ఈ మెయిన్స్ పరీక్షలను నిర్వహించగా, సుమారు నాలుగు వేలకు పైగా అభ్యర్థులు హాజరయ్యారు. పరీక్షలు ముగిసిన నెల రోజుల వ్యవధిలోనే ఏపీపీఎస్సీ ఎటువంటి జాప్యం లేకుండా మూల్యాంకన ప్రక్రియను పూర్తి చేసి ఫలితాలను ప్రకటించడం గమనార్హం. ఎంపికైన

- మిగతా 2లో..


సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి


## జగన్ ఐదేళ్ల పాలన

# కక్ష సాధింపులతో చీకటిమయం

- "జగన్ గారూ! మీ కపట బుద్ధి చూస్తే నవ్వొస్తోంది" నారా లోకేశ్
- నాది కాలేజీ జీవితం, మీది జైలు జీవితం అంటూ లోకేశ్ విమర్శలు



**అమరావతి- సూర్యవాస్తవం, జూన్ 10:** సాక్షి చానల్లో ఓ డిబేట్లో అమరావతి మహిళలను కించపరిచేలా తీవ్ర వ్యాఖ్యలు చేయడం ఏపీలో రాజకీయ దుమారం రేపుతోంది. టీడీపీ, వైసీపీ నేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. ఈ క్రమంలో మంత్రి నారా లోకేశ్ వైసీపీ అధినేత జగన్‌ను ఉద్దేశించి విమర్శనాస్త్రాలు సంధించారు. జగన్ తీరును ఎండగట్టారు. గత ఐదేళ్ల పాలనపై ఘాటైన ఆరోపణలు చేశారు. "జగన్ గారూ! మీ కపట బుద్ధి చూస్తే నవ్వొస్తోంది" అంటూ ధ్వజమెత్తారు.

తన జీవితాన్ని, జగన్ జీవితాన్ని పోల్చారు. "నాకు కాలేజీ జీవితం ఉంది, మీకు జైలు జీవితం ఉంది. నాకు క్లాస్‌మేట్స్ ఉన్నారు, మీకు జైల్‌మేట్స్ ఉన్నారు. అర్థం అయ్యిందా రాజా?" అని లోకేశ్ ప్రశ్నించారు. మహిళలను గౌరవించడం తనకు నేర్పించారని, కానీ జగన్ మాత్రం కన్నతల్లిని, సొంత చెల్లిని ఇంటి నుంచి గెంటేసి, కోర్టుకు లాగారని ఆరోపించారు. అంతేకాకుండా, వారిపై రోజూ మీడియా, సోషల్ మీడియా ద్వారా దుష్ప్రచారం చేయిస్తున్నారని లోకేశ్ విమర్శించారు.

జగన్ ఐదేళ్ల ముఖ్యమంత్రి పాలన ఒక చీకటి అధ్యాయమని లోకేశ్ అభివర్ణించారు. ఈ కాలంలో కక్ష సాధింపు రాజకీయాలు, దళితులు మరియు మహిళలపై అఘాయిత్యాలు, మీడియా ద్వారా అబద్ధాల ప్రచారం జరిగాయని ఆరోపించారు. తమ ప్రభుత్వాన్ని విమర్శించిన వారిపై అక్రమ కేసులు బనాయించి, జైళ్లలో పెట్టించారని, ఆంధ్రప్రదేశ్‌ను పోలీస్ రాజ్యంగా మార్చారని దుయ్యబట్టారు. "మీ హయాంలో జరిగిన నేరాలకు మమ్మల్ని నిందించే ప్రయత్నం కూడా చేయొద్దు. కప్పిపుచ్చే రోజులు పోయాయి" అని నారా లోకేశ్ స్పష్టం చేశారు.

# ఏపీ పారిశ్రామికాభివృద్ధికి ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు

- సీఎం చంద్రబాబు ఛైర్మన్, టాటా సన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్ కో-ఛైర్మన్
- 2047 నాటికి స్వర్ణాంధ్ర ప్రదేశ్ సాధన ప్రధాన లక్ష్యం
- విశాఖలో టీసీఎస్ కేంద్రం, విమానయాన అభివృద్ధికి టాటాతో చర్చలు
- అమరావతిలో సీఐఐ భాగస్వామ్యంతో గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్
- రాష్ట్రంలో పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి కల్పనపై ప్రత్యేక దృష్టి

**అమరావతి-సూర్యవాస్తవం, జూన్ 10:** ఆంధ్రప్రదేశ్‌ను పారిశ్రామికంగా అగ్రగామిగా నిలపడంతో పాటు, ఆర్థిక ప్రగతిని వేగవంతం చేసే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సీఎం చంద్రబాబు ఛైర్మన్‌గా, ప్రముఖ పారిశ్రామికవేత్త, టాటా సన్స్ ఛైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ కో-ఛైర్మన్‌గా ఒక ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది. సభ్యులుగా సీఐఐ డీజీ చంద్రజీత్ బెనర్జీ, అపోలో ఆసుపత్రి వైస్ ఛైర్‌పర్సన్ ప్రీతారెడ్డి, భారత్ బయోటెక్ ఎండీ సుచిత్ర ఎల్ల, ప్రొఫెసర్ రాజ్‌రెడ్డి, సతీశ్ రెడ్డి, జీఎం రావు, ఎల్ అండ్ టీ ఛైర్మన్ సుబ్రమణ్యన్, టీవీఎస్ మోటార్ ఛైర్మన్ వేణు శ్రీనివాసన్, సీఎస్ విజయానంద్ ఉండనున్నారు. 'స్వర్ణాంధ్ర ప్రదేశ్ ఆర్థికాభివృద్ధి టాస్క్‌ఫోర్స్'గా నామకరణం చేసిన ఈ బృందం.. 2047 నాటికి రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు వ్యూహరచన చేయనుంది. ఈ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటుకు సంబంధించి సీఎం చంద్రబాబు గతేడాది ఆగస్టులో టాటా గ్రూప్ ఛైర్మన్ ఎన్. చంద్రశేఖరన్‌తో భేటీ అనంతరం ప్రకటన చేశారు. 2027 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే ప్రథమ స్థానంలో నిలపాలన్నది తమ ప్రభుత్వ దార్శనికత అని ఆయన అప్పుడు స్పష్టం చేశారు. ఈ లక్ష్య సాధనలో భాగంగా 2024 నవంబరులో ఈ టాస్క్‌ఫోర్స్ తొలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రాథమిక లక్ష్యాలు, దృష్టి సారించాల్సిన కీలక రంగాలపై చర్చించారు. ప్రభుత్వ అధికారులు, పరిశ్రమల ప్రముఖులు, వివిధ రంగాల నిపుణులతో కూడిన ఈ టాస్క్‌ఫోర్స్.. రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించడానికి, ఆర్థిక ప్రగతిని పరుగులు పెట్టించడానికి అవసరమైన కార్యాచరణ ప్రణాళికలను రూపొందిస్తుంది.

మౌలిక సదుపాయాల కల్పన, నవ పారిశ్రామికవేత్తల ప్రోత్సాహం, నైపుణ్యాభివృద్ధి, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్‌ఎంఈ)కు చేయూత, తయారీ రంగం అభివృద్ధి వంటి కీలక అంశాలపై ఈ టాస్క్‌ఫోర్స్ ప్రధానంగా దృష్టి సారిస్తుందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అలాగే విశాఖలో టీసీఎస్ అభివృద్ధి కేంద్రాన్ని నెలకొల్పడానికి, ఎయిర్ ఇండియా, విస్తారా విమానయాన సంస్థల ద్వారా రాష్ట్రంలో విమాన సేవలను మెరుగుపరచడానికి టాటా గ్రూపుతో భాగస్వామ్యం కుదుర్చుకునే అంశాలను కూడా ప్రభుత్వం చురుగ్గా పరిశీలిస్తోంది.

# రేపు అమరావతిలో కూటమి సభ...

- ఉత్తర్వులు జారీ చేసిన ఏపీ సీఎస్
- రేపు సుపరిపాలన - స్వర్ణాంధ్రప్రదేశ్ పేరుతో ఏపీలో రాష్ట్ర స్థాయి వేడుకలు
- అమరావతిలో రేపు సాయంత్రం బహిరంగ సభ
- బహిరంగ సభలో పాల్గొననున్న సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్
- 175 నియోజకవర్గాల్లో కూటమి నేతల ఆధ్వర్యంలో నిర్వహించనున్న విజయోత్సవ ర్యాలీలు



**అమరావతి-సూర్యవాస్తవం, జూన్ 10:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయిన సందర్భంగా ఈ నెల 12న అమరావతిలో బహిరంగ సభను నిర్వహించనున్నారు. 'సుపరిపాలన - స్వర్ణాంధ్రప్రదేశ్' పేరుతో జూన్ 12న రాష్ట్ర స్థాయి వేడుక నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది.ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ నిన్న ఉత్తర్వులు జారీ చేశారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, అఖిల భారత సర్వీస్ అధికారులతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. కార్యక్రమానికి తగిన ఏర్పాట్లు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ క్రమంలోనే అమరావతి సచివాలయం భవనం వెనుక భాగంలో బహిరంగ సభ వేదికను ఏర్పాటు చేస్తున్నారు. గురువారం సాయంత్రం 5 గంటలకు అమరావతిలో నిర్వహించే ఈ బహిరంగ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పాల్గొని, ఏడాదిలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించనున్నారు. అదే విధంగా, రాబోయే నాలుగేళ్లలో ఎలాంటి కార్యక్రమాలను చేపట్టబోతున్నారు, ప్రణాళికలు, నాలుగేళ్ల పాలన ఏ విధంగా కొనసాగనుంది అనే విషయాలను ఈ వేదిక ద్వారా తెలియజేసే అవకాశం ఉంది. రాబోయే నాలుగేళ్ల పాలనకు సంబంధించి ఇప్పటికే ముసాయిదాను కూడా సిద్ధం చేసినట్లు సమాచారం. అలాగే రేపు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో విజయోత్సవ ర్యాలీలు, సంబరాలు నిర్వహించేందుకు కూటమి నేతలు సన్నద్ధమయ్యారు.

# యోగాతో శారీరక ఆరోగ్యం

(మొదటిపేజీ తరువాయి

ఇళ్లవద్ద నుంచి ప్రాంగణానికి చేర్చడం నుంచి వారు తిరిగి ఇంటికి చేరేవరకు బాధ్యత తీసుకోవాలన్నారు. 19, 20, 21 తేదీలు కీలకమని, అధికారులంతా పణాళికాబద్ధంగా, కలసికట్టుగా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. సమావేశానికి ముందు ఎయు గ్రౌండ్స్‌లో నిర్వహిస్తున్న యోగా శిక్షణను మంత్రి లోకేష్ తిలకించారు.

# ఏపీలో గ్రూప్-1 మెయిన్స్ రిజల్ట్స్ విడుదల

(మొదటిపేజీ తరువాయి)

అభ్యర్థుల జాబితాను కమిషన్ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. మెయిన్స్ పరీక్షలలో ఉత్తీర్ణులైన అభ్యర్థులను 1:2 నిష్పత్తిలో మౌఖిక పరీక్షలకు (ఇంటర్వ్యూలకు) ఎంపిక చేసినట్లు ఏపీపీఎస్సీ వర్గాలు తెలిపాయి. ఈ ఇంటర్వ్యూలను జూన్ 23వ తేదీ నుంచి 30వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు కమిషన్ స్పష్టం చేసింది. ఇంటర్వ్యూలకు సంబంధించిన పూర్తి షెడ్యూల్, కాల్ లెటర్లను త్వరలోనే అభ్యర్థులకు అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ ప్రక్రియ ద్వారా వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న గ్రూప్-1 స్థాయి పోస్టులను భర్తీ చేయనున్నారు. అభ్యర్థులు తదుపరి సమాచారం కోసం ఎప్పటికప్పుడు ఏపీపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌ను పరిశీలిస్తూ ఉండాలని అధికారులు సూచించారు.

# నేరగాళ్లకు వణుకు పుట్టాలి

(మొదటిపేజీ తరువాయి)

ఏపీ డీజీపీకి లేఖ రాసింది. ఉమ్మడి అనంతపురం జిల్లా రామగిరి మండలంలో ఎనిమిదో తరగతి బాలికపై కొన్నేళ్లుగా అత్యాచారం జరుగుతున్న ఘటన ఆలస్యంగా వెలుగులోకి రాగా, ఆరుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు, పరారీలో ఉన్న మిగతా వారిని త్వరలో పట్టుకుంటామని శ్రీసత్యసాయి జిల్లా ఎస్పీ తెలిపారు.

# పొగాకు కొనుగోళ్లకు కంపెనీలు అంగీకారం

## - కంపెనీల ప్రతినిధులతో రైతు సంఘాల చర్చలు



**గుంటూరు-సూర్యవాస్తవం, జూన్ 10:** రైతుల వద్ద ఉన్న బర్లీ పొగాకును కొనుగోలు చేయటానికి కంపెనీలు అంగీకారం తెలిపాయని రైతు సంఘాల నాయకులు తెలిపారు. గుంటూరులో ఐటిసి జనరల్ మేనేజర్ వెంకట్రామిరెడ్డి, ఎలైన్స్ కేర్ అధినేత చేబ్రోలు రవీంద్ర, పోలిశెట్టి ఇండిస్టీ అధినేత పోలిశెట్టి శ్యామ్, వివిధ కంపెనీల ప్రతినిధులతో మాజీ మంత్రి, రైతు సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు, ఎపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య, నల్లమడ రైతు సంఘం నాయకులు కొల్లా రాజమోహన్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజరు బృందం సభ్యులు మంగళవారం చర్చలు జరిపారు. ఈ సందర్భంగా రైతు సంఘాల నాయకులు మాట్లాడుతూ గతేడాది పొగాకు ధర ఉండటం, కంపెనీలు చెప్పటంతో రైతులు ఈ ఏడాది పొగాకు పంట ఎక్కువ వేశారన్నారు. కానీ పొగాకు కొనుగోలు చేయడానికి కంపెనీలు ముందుకు రాకపోవడంతో రైతులు అప్పుల్లో కూరుకుపోయారని తెలిపారు. ఇప్పటికే ముగ్గురు రైతులు ఆత్మహత్య చేసుకున్నారన్నారు.

రైతుల ఆందోళనల నేపథ్యంలో నల్లబర్లీ పొగాకు కొనుగోళ్లకు ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు. 70 మిలియన్ కేజీలకుగానూ 25 మిలియన్ కేజీలు ఐటిసి, జిపిఐ కంపెనీలు, మరో 25 మిలియన్ కేజీలు ఇతర కంపెనీలు, మిగిలిన 25 మిలియన్ కేజీలు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. కంపెనీలకు ఇచ్చిన లక్ష్యం ప్రకారం కొనుగోలు చేయాలని కోరారు. కొనుగోలు చేయకపోతే భవిష్యత్‌లో రైతులు ఎవ్వరూ పంట వేసే పరిస్థితి ఉండదని, ఇది వ్యాపారులకూ నష్టమని తెలిపారు. ఈ సందర్భంగా కంపెనీలు స్పందిస్తూ రైతులకు అండగా ఉంటామని, టార్గెట్‌కు మించి కొనుగోలు చేయడానికి ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. ఇతర కంపెనీలతోనూ ప్రత్యక్షంగా చర్చిస్తామని తెలిపారు.


# శాప్‌కు సభ్యుల నియామకం

**అమరావతి-సూర్యవాస్తవం, జూన్ 10:** ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (ఎస్‌ఎఎపి)కు సభ్యులను ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు క్రీడా శాఖ కార్యదర్శి వి వినరు చంద్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. శాప్ సభ్యులుగా ఇ రజిని, ఎ రమణారావు, ఎమ్‌డి రమేష్ కుమార్, పి రవీంద్రనాథ్, ఎస్ సంతోష్ కుమార్, కె జగదీశ్వరి, బి శివ, పిబివిఎస్‌ఎన్ రాజు (బుచ్చిరాజు)ను నియమిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వీరు ఈ పదవిలో రెండేళ్లపాటు కొనసాగనున్నట్లు తెలిపారు. శాప్ విసి అండ్ ఎమ్‌డి ఎక్స్ అఫిసియో మెంబర్ కన్వీనర్‌గా కొనసాగుతారని పేర్కొన్నారు.

# ద్రోణి ప్రభావంతో 2 రోజులు భారీ వర్షాలు

## - విపత్తుల నిర్వహణ సంస్థ

**అమరావతి-సూర్యవాస్తవం, జూన్ 10:**



ఉపరితల ద్రోణి ప్రభావంతో రానున్న 2 రోజులపాటు రాష్ట్రంలో పలు చోట్ల భారీ వర్షాలు పడే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. గంటకు 40 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు హోర్డింగ్‌లు, చెట్లు, శిథిలావస్థలో ఉన్న భవనాలు, గోడలు వంటి వాటి దగ్గర నిలబడవద్దని సూచించారు. ప్రకాశం, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు, నంద్యాల, కర్నూలు, అనంతపురం, శ్రీ సత్యసాయి, వైఎస్‌ఆర్ కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో బుధవారం మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. మిగతా జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉదని తెలిపారు. విజయనగరం, పార్వతీపురం మన్యం, పశ్చిమ గోదావరి, ఏలూరు, ఎన్‌టిఆర్, గుంటూరు, పల్నాడు, నెల్లూరు జిల్లాల్లో బుధవారం 40 నుంచి 41 డిగ్రీల వరకూ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందన్నారు. విభిన్న వాతావరణ పరిస్థితుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# నకిలీ పట్టాల కేసులో ఇరికించేలా ఉన్నారు

## - హైకోర్టుకు పేర్ని నాని, కుమారుడు

**అమరావతి-సూర్యవాస్తవం, జూన్ 10:** మచిలీపట్నంలో నకిలీ పట్టాల పంపిణీ వ్యవహారంలో తమపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోకుండా ఉత్తర్వులు జారీ చేయాలంటూ మాజీ మంత్రి పేర్ని నాని, ఆయన కుమారుడు పేర్ని సాయి కృష్ణమూర్తి హైకోర్టులో పిటిషన్ వేశారు. ఒక పత్రికలో తాము 10 వేల నకిలీ పట్టాలు చేసినట్లు కథనం వచ్చిందని, ఆ కథనాన్ని ఆధారంగా చేసుకుని నకిలీ పట్టాల కేసులో తమను ఇరికించే ఆస్కారం ఉందన్నారు. అక్కడి పేదలు ఎన్నో ఏళ్లుగా ఉంటున్నారని, వారికి పట్టాలు ఇవ్వలేదన్నారు. వాళ్ల వినతుల మేరకు తహశీల్దార్ అర్హులను గుర్తించి పట్టాలు మంజూరు చేశారన్నారు. అర్హుల ఎంపికలో లేదా పట్టాల తయారీలో తమ ప్రమేయం లేదన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే వైసిపి నేతలను తప్పుడు కేసుల్లో ఇరికిస్తున్నారని, అధికారులు కూడా టిడిపికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. ఈ పిటిషన్‌ను గురువారం హైకోర్టు విచారణ చేసే అవకాశం ఉంది.

# కారును ఢీకొన్న వ్యాన్ ..

## - ముగ్గురు మృతి

**కోటబొమ్మాళి -సూర్యవాస్తవం, జూన్ 10:** శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలంలోని జాతీయ రహదారి ఎత్తు రాళ్లపాడు గ్రామ సమీపంలో మంగళవారం తెల్లవారుజామున సంభవించిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ఒడిశా రాష్ట్రం బ్రహ్మపురం రాధాకృష్ణ వీధికి చెందిన డ్రైవర్ గోకుల్ పండా (33), మిసినిపూర్‌కు చెందిన సుశాంత్ కుమార్ శబత్ (42), అతని కుమార్తె సంతోషి శబత్ (3) కారులో విశాఖపట్నం సింహాచలం ఆలయానికి వెళ్లి తిరుగువస్తుండగా మార్గంమధ్యలో ఎత్తురాళ్లపాడు సమీపంలో బహిర్భూమికి కారు నిలుపుదల చేశారు. అదే సమయంలో లగేజ్ మినీ వ్యాన్ కారును బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో డ్రైవర్, తండ్రీకుమార్తెలు తీవ్రంగా గాయపడ్డారు. శ్రీకాకుళం జిజిహెచ్‌లో చికిత్స పొందుతూ ముగ్గురూ మరణించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## కూటమి నాయకులకు
# పట్టుకొన్న హామీల భయం

### వైసీపీ జిల్లా గ్రీవెన్స్‌సెల్ అధ్యక్షులు బాకే హాబీబుల్లా



**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూన్ 10:** కూటమి ప్రభుత్వం వచ్చి ఒక సంవత్సరం కావస్తున్నా ఇప్పటి వరకు ఇచ్చిన హామీలు అములు చేయలేక పూర్తిగా విఫలమై రోజురోజుకు తమ ప్రభుత్వం పై పెరుగుతున్న ప్రజా వ్యతిరేకతకు సంకేతంగా కూటమి నాయకుల మాటల్లో వారి పాలనలో వారి భయం స్పష్టంగా కనిపిస్తున్నది, తమ ఒక సంవత్సర పాలనలో హామీలు అమలు కు వాయిదాల మీద వాయిదాలతో దినాలను ముందుకు దొబ్బడం వల్ల తమ ప్రభుత్వము పై వస్తున్న ప్రజా వ్యతిరేకత మరియు ఇంకోపక్క రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి కి ప్రజల్లో వస్తున్న ప్రజాధారణ స్పందన చూసి, కూటమి నాయకులకు జగన్ భయం పట్టుకొనట్టుగా కనబడుతోంది, ఈ కారణంగానే కూటమి ప్రభుత్వం అడ్డంగా వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై, అక్రమ కేసులు పెట్టి భయాందోళనకు గురిచేస్తున్నారు, కూటమి నాయకులు తమ పాలనా వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే రాష్ట్రంలో డైవర్షన్ పాలిటిక్స్ కోసం అధికార బలంతో ఇష్టారాజ్యంగా అనధికార ఏమర్జన్సీని ప్రకటించినట్టుగా కూటమి పాలన సాగుతున్నది. ఎన్నికల్లో కూటమి నాయకులు ఇచ్చిన హామీల అములు కు రాష్ట్ర వ్యాప్తంగా వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న నిరసన ప్రదర్శనలకు వస్తున్న ప్రజా స్పందన చూసి భయంతో కూటమి ప్రభుత్వం ఎట్టకేలకు హామీలపై దృష్టి సారిస్తున్నట్టు కనబడుతోంది గత 2024 ఎన్నికల్లో గెలిచిన తర్వాత చలనం లేక మూల పడ్డ హామీల పత్రం "ప్రజగళం మేనిఫెస్టో" పై పేరుకు పోయిన దుమ్మును దులిపి ఇచ్చిన హామీలలో కొన్ని అములు చేస్తామని మళ్ళీ మళ్ళీ చెప్పడం చూస్తుంటే టీడీపీ కి భవిష్యత్తు కష్టంగానే ఉన్నట్లుగా టీడీపీ నాయకులు భావించి నట్టుగా కనిపిస్తున్నది, ఇక టీడీపీ పార్టీ పై రోజురోజుకు వారి పార్టీ నాయకులే బహిరంగంగా పార్టీకి భవిష్యత్తు కష్టమని ప్రకటిస్తున్నారు, భవిష్యత్తు లో పార్టీ గెలుపుకు జనసేన బీజేపీ పార్టీలతో పొత్తు అనివార్యమని అందరం కలిసి సాగాలని అనే విషయాన్ని స్వయంగా బాబు మరియు లోకేష్ గతంలో మహానాడు ప్రసంగాల్లో చెప్పడం చూస్తుంటే టీడీపీ పార్టీ ఒంటరిగా పోటీ చేసి గెలవడం కష్టంగానే ఉన్నట్టు స్పష్టగా కనిపిస్తున్నది. భవిష్యత్తు లో పార్టీ గెలుపు కోసం ఇప్పటి నుండే పొత్తుల కోసం బహిరంగ సభలో మాట్లాడడం చూస్తుంటే పార్టీకి కష్టకాలం మొదలు అయినట్టు తెలుస్తోందనీ తెలిపారు బాకే హబీబుల్లా.

# ప్రజలకు దగ్గరయ్యేలా పనిచేయాలి

### - ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుత్తి- సూర్య వాస్తవం, జూన్ 10:** గుత్తి పట్టణం టీడీపీ కార్యాల యం నందు గుంతకల్లు నియో జకవర్గం శాసన సభ్యులు గుమ్మ నూరు జయరాం ఆధ్వర్యంలో గు త్తి పట్టణం మరియు మండలం ఫీ ల్డ్ అసిస్టెంట్లు మరియు డీలర్ల తో ముఖ్యమైన సమావేశం నిర్వ హించడం జరిగింది. ఈ సందర్భం గా గుమ్మనూరు జయరాం మా ట్లాడుతూ గుంతకల్లు నియోజ కవర్గంలో ప్రజలతో మమేకమై వారికి పని చెయ్యాలంటే మొదట గా గుర్తు వచ్చే వాళ్ళు డీలర్లు ఫీల్డ్ అసిస్టెంట్లు కాబట్టి మీరు సమర్థ వంతం గా పని చేసి కూటమి ప్ర భుత్వానికి ఇటు ఎమ్మెల్యే గుమ్మ నూరు జయరాంకి మంచి పేరు తీ సుకొని వచ్చి రాబోయే స్థానిక ఎ న్నికల్లో మన అభ్యర్థుల గెలుపు లో కీలకం కావాలని ఎమ్మెల్యే గు మ్మనూరు జయరాం తెలియజే శారు అదే విదంగా చాలా గ్రామా ల్లో మన టీడీపీ కార్యకర్తలకు కా కుండా వైసీపీ నా యకులకు కొం త మంది పని చేస్తున్నట్లు తమ ద్రుష్టికి వచ్చిందని మన వాళ్లకు కా కుండా వేరే పార్టీ వారికి ఎక్కు వగా ప్రాధాన్యత ఇస్తే వారికి మొ దటి హెచ్చరిక జారీ చేస్తున్నాను అని తెలిపారు. వేరే పార్టీ వాళ్లకు కూడా పని చెయ్యండి కాని మొద ట మన కార్యకర్తలకు చేసిన త ర్వాతనే అనేది గుర్తు పెట్టుక వా లని హితువు పలికారు. అనంత రం గుత్తి పట్టణ అధ్యక్షులు యం కే చౌదరి మాట్లాడుతూ ఈనెల 12వ తారీఖున మనముఖ్య మం త్రి చంద్రబాబు మరియు మన ఎ మ్మెల్యే గుమ్మనూరు జయరాం ప్రమాణస్వీకారం చేసి సంవత్స రం పూర్తి అవుతున్న సందర్భంగా గుంతకల్లు పట్టణం నందు భారీ బైక్ ర్యాలీ నిర్వహించడం జరు గుతుంది అని అందరు తప్పకుం డా హాజరై కార్యక్రమంని విజయ వంతం చేయాలని కూటమి నా యకులకు కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో గుత్తి పట్టణ,మండలం కూటమి నాయ కులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాకీ వనంలో సహాయ గుణం పరిమళించెను




**పామిడి- సూర్య వాస్తవం, జూన్ 10:** మండలంలోని జి కొట్టాల దళిత వాడకు చెందిన ఓబులేష్ అను వ్యక్తికి చెందిన పసు గ్రాసం (గడ్డివాము) రెండు రోజుల క్రితం గుర్తు తెలియని దుండగులు నిప్పు అంటించడంతో కాళి బూడిద అయినది. గడ్డివాము బాధిత కుటుంబీకులు అదే గ్రామానికి చెందిన జంగం సుదర్శన్ యాదవ్ ను ఆశ్రయించగా అతని ద్వారా రామగిరి ఎస్సై సుధాకర్ యాదవ్ ను కలసి జరిగిన విషయం విన్నవించుకోగా తక్షణమే ఆయన స్పందించి ఒక ట్రాక్టర్ లోడ్ వరిగడ్డి విలువ 10వేల రూపాయలు చొప్పున 4 ట్రాక్టర్లకు 40 వేల రూపాయలను వారి చేతికి ఇవ్వగా వారు గార్లదిన్నె మండలంలోని ముంటిమడుగు కొత్తపల్లి యందు నాలుగు ట్రాక్టర్ల వరిగడ్డి కొనుగోలు చేసి మంగళవారం బాధితుని గ్రామానికి సరఫరా చేయడమైనది. ఇందులకు బాధిత కుటుంబీకులు ఎస్ఐ సుధాకర్ యాదవ్ కు అలాగే స్వస్థల సుదర్శన్ యాదవ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జంగం సూర్యనారాయణ జంగం పుల్లయ్య సాయిగౌడ్ నడిపిసుంకన్న ఓబులయ్య రంగస్వామియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యార్థిని హత్య కేసు నిందితుడు అరెస్ట్

- ❖ నిందితుడు నరేష్ ఆస్తులు జెప్తు
- ❖ ప్రభుత్వ పథకాలు రద్దు
- ❖ సీఐ రాజేంద్రనాథ్ యాదవ్ సస్పెండ్
- ❖ జిల్లా ఎస్పీ పి జగదీష్ వెల్లడి







**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూన్ 10:** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఇంటర్మీడియట్ విద్యార్థిని హత్య కేసును అనంతపురం పోలీసులు చేదించారు. హత్య కేసులో నిందితుడు నరేష్ ను అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ పి జగదీష్ మంగళవారం నాడు మీడియా ముందు వెల్లడించారు. జూన్ 3న అనంతపురం నగరంలోని రామకృష్ణ కాలనీకి చెందిన ఇంటర్ విద్యార్థిని తన్మయిని.. నిందితుడు నరేష్ బైక్ పై తీసుకెళ్లి దారుణంగా హతమార్చాడు. ఈ ఘటన రాష్ట్రంలో తీవ్ర సంచలనం రేపింది. కేసుకు సంబంధించిన వివరాలను ఎస్పీ మీడియాకు వివరించారు. "తన్మయితో నరేష్ తో మూడు నెలల క్రితం పరిచయం ఏర్పడింది. నెల రోజులుగా ఇద్దరూ ప్రేమించుకుంటున్నారు. తనను పెళ్లి చేసుకోవాలంటూ నరేష్పా తన్మయి ఒత్తిడి చేసింది. అప్పటికే నిందితుడికి వివాహం జరిగింది. ఈ విషయం చెప్పినప్పటికీ తనను వివాహం చేసుకోవాల్సిందేనంటూ తన్మయి పట్టుబట్టింది. పెళ్లి చేసుకోవడం ఇష్టం లేని నరేష్.. తన్మయిని తీసుకెళ్లి దారుణంగా హతమార్చాడు" అని ఎస్పీ తెలిపారు. ఇలాంటి ఘటనలను రాష్ట్ర ప్రభుత్వం సీరియస్ గా తీసుకుందన్నారు. నిందితులను అరెస్టు చేసి చట్టప్రకారం శిక్షించడమే కాకుండా ఆ కుటుంబానికి సంబంధించిన ఆస్తులు అటాచ్ చేయడం, వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు కూడా నిలుపుదల చేయనున్నట్లు ఎస్పీ తెలిపారు.

**రాజేంద్రనాథ్ యాదవ్ సస్పెండ్**

అంతపురం నగరంలో సంచలనం సృష్టించిన ఇంటర్మీడియట్ విద్యార్థిని కేసులో అనంతపురం ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ సిఐ రాజేంద్రనాథ్ యాదవ్ జాప్యం చేశాడని మృతురాలి బంధువులు ఆరోపించారు. తమ కుమార్తె కనిపించడం లేదంటూ పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఒకటవ పట్టణ సిఐ రాజేంద్రనాథ్ యాదవ్ సకాలంలో స్పందించలేదంటూ ప్రజాసంఘాలు కూడా ఆందోళనకు దిగాయి. ఒకటో పట్టణ పోలీసులు సకాలంలో సహకరించి ఉంటే మృతురాలు తన్మయి ఇలాంటి పరిస్థితి వచ్చి ఉండేది కాదని బంధువులు ఆరోపించారు. దీనిపై సమగ్ర విచారణ చేపట్టి ఒకటో పట్టణ సిఐ రాజేంద్రనాథ్ యాదవ్ పై సస్పెన్షన్ వేటును వేశారు జిల్లా ఎస్పీ పి .జగదీష్.

# అవసరమైన పనులకు అంచనాలు సిద్ధం చేయండి



**రాప్తాడు-సూర్య వాస్తవం, జూన్ 10:** రాప్తాడు నియోజకవర్గ పరిధిలోని చెరువుల మరమ్మతులు, పునర్నిర్మాన పనులను వేగవంతం చేయాలని జలవనరుల శాఖ అధికారులను ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో రాప్తాడు నియోజకవర్గంలోని అనంతపురం మరియు ధర్మవరం డివిజన్లకు సంబంధించిన జలవనరుల శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రపంచబ్యాంక్ నిధులతో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు,చెరువుల మరమ్మతులు, పునర్నిర్మానం, పునరుద్దరణ కోసం అంచనాలు తయారు చేయడం వంటి వాటి గురించి చర్చించారు. ఈ సందర్భంగా చెరువుల పరిస్థితి గురించి అధికారులు ఎమ్మెల్యే సునీతకు వివరించారు. పేరూరు ప్రాజెక్ట్ అభివృద్ధిలో భాగంగా గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం హయాంలో మంజూరైన రూ.22 కోట్ల జైకా నిధులు వినియోగం, వివరాలు,బ్యాలెన్స్ రూ.6 కోట్ల నిధులు వినియోగం గురించి కూడా చర్చించారు. పేరూరు ప్రాజెక్ట్ గేట్ల మరమ్మత్తులకోసం మంజూరైన రూ.1.21 కోట్ల నిధులు ఎంతవరకు వినియోగించారని ఆరా తీశారు. భారీ వర్షాలకు తెగిన కనగానపల్లి చెరువు నిర్మాణం,జీడిపల్లి రిజర్వాయర్ నుంచి పేరూరు డ్యాంకు సాగునీరు అందించే పరిటాల రవీంద్ర సాగునీటి కాలువ దుబ్బార్లపల్లి దగ్గర నుంచి నసనకోట చెరువుకు నీళ్ళు ఇవ్వడానికి కాలువ త్రవ్వకం కోసం సర్వే నివేదిక వంటి వాటిపై కూడా ఆరా తీశారు. రామగిరి, కనగానపల్లి, రాప్తాడు మండలాలలో ప్రవహించే పండమేరు వాగుపై నెమలివరం దగ్గర మరియు అవసరం ఉన్నచోట చెక్ డ్యాం లు నిర్మాణం గురించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. నడిమి వంక పరిధిలో రక్షణ గోడ నిర్మాణం గురించి చర్చించారు.రాప్తాడు నియోజకవర్గంలోని 32 చిన్న నీటిపారుదల చెరువుల మరమ్మతులు, పునర్నిర్మానం, పునరుద్దరణ కోసం ఆర్.ఆర్.ఆర్. స్కీమ్ కింద రూ.19 కోట్లతో ఎస్టిమెట్స్ పంపామని అధికారులు వివరించారు.రూ.7.50 కోట్ల ఏపీ ఐఐఎటిపి నిధులనుంచి మంజూరైన గొందిరెడ్డిపల్లి, బొమ్మేపర్తి, కందుకూరు, మదిగుబ్బ, బి యాలేరు చెరువుల మరమ్మతులు గురించి చర్చించారు. అవసరమైన వాటికి అంచనాలు సిద్ధం చేస్తే సంబంధిత మంత్రి దృష్టికి తీసుకెళ్లి పనులు చేపట్టేలా చేస్తామని అన్నారు.

# చిన్నపిల్లలు, మహిళలపై అత్యాచారాలకు పాల్పడితే తాటతీస్తా

### - రేంజ్ డీఐజీ డా.శెముషి



**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూన్ 10:** మహిళలు, చిన్నారులపై అత్యాచారాలు, దాడులు చేసేవారిని ఎంతటి వానినైనా వదిలే ప్రసక్తే లేదని అనంతపురం రేంజ్ డీ.ఐ.జీ డా. శెముషి తీవ్రంగా పరిగణించారు. ఇలాంటి పాశవిక ఘటనల్లో పాల్గొనేవారికి ప్రభుత్వ పథకాలు లేదా రాయితీలు ఇవ్వకుండా చూడాలని ప్రభుత్వం వద్దకు ప్రత్యేక సిఫారసు చేస్తామన్నారు. అత్యాచారం మరియు దాడులు చేసే వ్యక్తులపై రౌడీషీట్లు తెరిచి, వారిని జిల్లా నుంచి స్థిరంగా వెలివేసేలా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇలాంటి నేరాల్లో పాల్గొనే వారిపై క్రిమినల్ కేసులు మాత్రమే కాకుండా, అవసరమైతే కౌన్సిలింగ్, మరియు కఠిన చర్యలు అమలు చేయడాన్ని కూడా ఉపేక్షించమన్నారు. కొంతమంది రౌడీషీటర్లు అమాయకులను బెదిరిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చినట్లు చెప్పారు. వారు ఎంత పెద్దవారైనా, ప్రభావవంతులైన వారైనా చట్టపరమైన చర్యలు తప్పక అమలు చేస్తామని స్పష్టం చేశారు.

# నాలుగోరోజు తెప్పపై విహరించిన శ్రీ పద్మావతీ అమ్మవారు

### - గజ వాహనంపై విహరించిన పద్మావతీ అమ్మవారు

**తిరుచానూరు - సూర్యవాస్తవం, జూన్ 10:** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి తెప్పోత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు మంగళవారం పద్మ సరోవరంలో శ్రీ పద్మావతీ అమ్మవారు తెప్పపై ఐదు చుట్లు విహరించి భక్తులను అనుగ్రహించారు. ఇందులో భాగంగా ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి సహస్రనామార్చన, నిత్యార్చన, నిర్వహించారు. మధ్యాహ్నం 03.00 నుండి 4.30 గంటల వరకు స్వామి వారికి వేడుకగా అభిషేకం నిర్వహించారు. ఇందులోభాగంగా పాలు, పెరుగు, తేనె, చందనం, సుగంధ ద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు. సాయంత్రం 6.30 గంటలకు ఉత్సవమూర్తులను పద్మపుష్కరిణి వద్దకు వేంచేపు చేశారు. సాయంత్రం 6.30 నుండి రాత్రి 7.15 గంటల వరకు తెప్పోత్సవం వైభవంగా జరిగింది. అనంతరం శ్రీ పద్మావతీ అమ్మవారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో గజ వాహనంపై ఊరేగి భక్తులను కటాక్షించారు. కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో హరీంధ్రనాథ్, ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ రమేష్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు చలపతి ఇతర అధికారులు, ఆలయ అర్చకులు, శ్రీవారి సేవకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# డబుల్ ఇంజన్ సర్కార్‌తో ప్రగతి వైపు ఏపీ అడుగులు

**- నిధులు పక్కదారి పట్టించి రాష్ట్రాన్ని నాశనం చేశారు - వికాస్ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి**






**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూన్ 10:** డబుల్ ఇంజన్ సర్కార్ తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రగతి వైపు నడుస్తోందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. 11సంవత్సరాల భారతీయ జనతా పార్టీపై నగరంలోని ఒక ప్రైవేటు హోటల్లో వృత్తి నిపుణుల సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ తో పాటు ఎమ్మెల్యే దగ్గుపాటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసీపీ పాలనలో విధ్వంసం తర్వాత ప్రజలు అన్ని ఆలోచించి ఎన్డీఏకి అధికారం ఇచ్చారన్నారు. రాష్ట్రంలో ఎన్నో వ్యవస్థలు విధ్వంసం అయ్యాయని గత ఐదేళ్లలో కేంద్ర ప్రభుత్వ సహకారాన్ని తీసుకోలేకపోయారన్నారు. కేంద్రం నుంచి వచ్చిన నిధుల్ని వైసీపీ నాయకులు దారి మళ్లించారన్నారు. కానీ ఏపీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలోని డబుల్ ఇంజన్ సర్కార్ ఏడాది కాలంలోనే ఎంతో ప్రగతి సాధించిందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా 14 వేల 479 కోట్లు వచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వంలో 82 కేంద్ర పథకాలు మళ్లీ పట్టాలెక్కాయన్నారు. తాగునీటి సౌకర్యం, రహదారులు, అభివృద్ధి పనులకు ఊతం వచ్చిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వెనుకబడిన వర్గాలకు, మహిళలకు, శిశువులకు, గర్భిణులకు ప్రయోజనం కల్పించడమే కాకుండా, గ్రామాలలో అనేక వసతుల కల్పనకూ కేంద్ర పథకాలు ఉపయోగపడేవన్నారు. గతంలో జగన్ సర్కారు ఆ పథకాల పేరుతో నిధులు తీసుకుని దారి మళ్లించేసిందన్నారు. ఆ పథకాలకు రాష్ట్రవాటా ఇవ్వకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరించిందన్నారు. చంద్రబాబు నాయకత్వంలో మళ్లీ రాష్ట్రంలో అభివృద్ధి దిశగా నడుస్తోందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

# మహిళలకు చీరల పంపిణీ




**హిందూపురం-సూర్య వాస్తవం, జూన్ 10:** హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని టిడిపి నాయకుడు రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ బేవినహళ్లి ఆనంద్ కుమార్ సౌజన్యంతో500 మంది మహిళలకు చీరలు పంపిణీ చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు ఈ సందర్భంగా పలని నగర్ ఇందిరానగర్ ప్రజల సమక్షంలో కేక్ కట్ చేసి ఎమ్మెల్యే బాలకృష్ణ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు ఉన్న సేవ స్ఫూర్తితో సమాజానికి సేవ చేయాలన్న ఉద్దేశంతో 500 మంది మహిళలకు చీరలు పంపిణీ చేయడం జరిగిందని ఆనంద్ కుమార్ తెలిపారు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయానికి అనుగుణంగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఓ ప్రక్క సినిమా రంగంలో మరో ప్రక్క రాజకీయ రంగంలో రాణిస్తూ సమాజానికి ఎంతగానో దోహదపడుతున్నారని పేర్కొన్నారు, ఆయన నేర్పిన సామాజిక స్ఫూర్తితో వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టడానికి తన వంతు కృషి చేస్తానని ఆనంద్ కుమార్ తెలిపారు, అనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేశారు మహిళలు ఎంతో ఆనందంతో చీరలు తీసుకొని ఆనంద్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డి ఈ రమేష్ కుమార్ ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు వీరయ్య బాలాజీ కౌన్సిలర్ రాఘవేంద్ర సీనియర్ నాయకుడు గ్రీన్ పార్క్ నాగరాజ్ నాయకులు మంగేష్, సుమో సీనా జనసేన పార్టీ నాయకుడు నిమ్మకాయల రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## నేడు అనంతకు రానున్న

# మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ



**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూన్ 10:** ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ అనంతపురం జిల్లాలో రెండు రోజుల పర్యటనకు రానున్నట్లు ఐసీడీఎస్ పీడీ నాగమణి మంగళవారం తెలిపారు. బుధ, గురువారాల్లో ఆమె అనంతపురం జిల్లాలో పర్యటించనున్నట్లు వివరించారు. బుధవారం రాత్రి 7.30 గంటలకు అనంతపురం ఆర్.అండ్.బీ అతిథి గృహానికి ఆమె చేరుకుంటారు. 8 గంటల నుంచి అక్కడే విశ్రాంతి తీసుకుంటారు. గురువారం ఉదయం 9 గంటలకు ఆర్.అండ్.బీ అతిథి గృహంలో ప్రెస్ మీట్ నిర్వహిస్తారు. 10 గంటలకు స్థానిక ప్రభుత్వాస్పత్రి ఆవరణలోని సఖి సెంటర్ ను సందర్శిస్తారు. అక్కడ ఆశ్రయం పొందుతున్న మైనర్ బాలికను పరామర్శిస్తారు. దారుణ హత్యకు గురైన ఇంటర్ విద్యార్థిని తన్మయి కుటుంబాన్ని 11 గంటలకు సందర్శించి ఆమె తల్లిదండ్రులను పరామర్శిస్తారని ఐసీడీఎస్ పీడీ నాగమణి తెలిపారు. తిరిగి మధ్యాహ్నం 12 గంటలకు అతిథి గృహానికి చేరుకుంటారు. 12.30 గంటలకు భోజనం చేసి, 2 గంటలకు కడప జిల్లా ప్రొద్దుటూరుకు రోడ్డు మార్గంలో బయలుదేరి వెళ్తారని పీడీ వెల్లడించారు.

# యోగాపై ప్రతిఒక్కరికీ అవగాహన కల్పించాలి

**- జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ**





**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూన్ 10 :** యోగా పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పేర్కొన్నారు. మంగళవారం అనంతపురం నగరంలోని అశోక్ నగర్ లో ఉన్న ఇండోర్ స్టేడియంలో యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న జిల్లాస్థాయి యోగా కాంపిటీషన్స్ ని జాయింట్ కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న జిల్లాస్థాయి యోగా కాంపిటీషన్స్ షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలన్నారు. ఈనెల 10వ తేదీ నుంచి 14వ తేదీ వరకు ప్రతిరోజు జిల్లా స్థాయిలో యోగా కాంపిటీషన్స్ నిర్వహించడం జరుగుతోందన్నారు. యోగా ఆసనాలు, యోగా ఎస్సే, పోస్టర్లు, యోగా పెయింటింగ్, క్విజ్, గ్రూప్ యోగా, ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిలిం, సాంగ్, తదితర విభాగాలలో యోగాపై కాంపిటీషన్స్ నిర్వహిస్తున్నామని, ఇందులో జూనియర్, యువత, సీనియర్స్ ప్రతి ఒక్కరూ పాల్గొనవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఊరూరా అంగన్వాడీ పిలుస్తోంది




**పుట్టపర్తి - సూర్య వాస్తవం, జూన్ 10 :** గోరంట్ల మండలంలోని ఊరూరా అంగన్వాడీ పిలుస్తోంది కార్యక్రమం కొనసాగుతోంది. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సోమవారం నుంచి మొదలైన కార్యక్రమం ఊరూరా, వీధి వీధిలోనూ కొనసాగుతోంది. ఐసీడీఎస్ సూపర్ వైజర్ కొండసాని రజిత ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చురుగ్గా సాగుతోంది. చిన్నారుల వికాసం అంగన్వాడీల్లోనే సాధ్యమని, ఈ విషయాన్ని తల్లిదండ్రులు గుర్తించి, వారిని వెంటనే అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించి, వారి ఉజ్వల భవితకు దోహదపడాలని ఆమె పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా బూదిలి, పాలసముద్రం సెక్టార్లలోని అంగన్వాడీ కేంద్రాల పరిధిలో మంగళవారం ర్యాలీలు నిర్వహించారు. అంగన్వాడీ చిన్నారులు, తల్లులు, కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో లభించే సేవల గురించి వివరించారు.

# పోలీస్ ప్రియాంకకు సన్మానం



**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూన్ 10:** అనంతపురం మహిళా పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ కె.ప్రియాంకకు అక్కడి స్టేషన్ ఎస్.ఐ భారతి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. డిప్యూటేషన్ పై మహిళా పోలీస్ స్టేషన్ లో పని చేసిన ప్రియాంక..అనంతపురం మూడో పట్టణ పోలీస్ స్టేషన్ కు బదిలీ అయ్యారు. అందరితో స్నేహపూర్వకంగా ఉంటూ కలివిడిగా, కలుపుగోలుగా ఉండే ప్రియాంక.. తన పని తీరుతో కింది స్థాయి నుంచి పై స్థాయి అధికారుల మన్ననలు పొందారు. ఇప్పుడు బదిలీపై వెళ్తుండడంతో మహిళా పోలీస్ స్టేషన్ ఎస్.ఐ భారతి సహా సిబ్బంది ప్రియాంకను సన్మానించారు. ఎప్పుడూ చిరునవ్వుతో..ఆత్మవిశ్వాసంతో కనిపించే ప్రియాంక అందరికీ ఆదర్శమని ఎస్.ఐ కొనియాడారు. కార్యక్రమంలో హెచ్.సీలు సరోజమ్మ, బాలసుబ్రహ్మణ్యం రెడ్డి, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

# డ్వామా ఏపీడీగా బోయ శ్రీనివాసులు



**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం , జూన్ 10:** అనంతపురం జిల్లా డ్వామా ఏపీడీగా బోయ శ్రీనివాసులు(జల్లా శ్రీనివాసులు) నియమితులయ్యారు. కడప జిల్లా బద్వేలు డీ.ఎల్.డీ. ఓగా పని చేస్తున్న ఆయన్ను.. బుక్కరాయసముద్రం క్లస్టర్ ఏపీడీగా నియమిస్తూ ప్రభుత్వం సోమవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది.గతంలో జెడ్పీ డిప్యూటీ సీఈఓగా పని చేసిన బోయ శ్రీనివాసులు సమర్థవంతమైన అధికారిగా పేరు తెచ్చుకున్నారు.ఆయన సేవలను గుర్తించి ఇప్పుడు కడప జిల్లా బద్వేలు నుంచి బుక్కరాయసముద్రం క్లస్టర్ కు ప్రభుత్వం బదిలీ చేసింది.ఉపాధి హామీ పథకాన్ని ఆయన పరుగులు పెట్టించనున్నారు.

# రైతు ప్రభుత్వం టీడీపీ




**రాప్తాడు -సూర్య వాస్తవం, జూన్ 10:** పంట పెట్టాలనుకునే ప్రతి రైతుకు విత్తన కాయలు అందిస్తామని టిడిపి గ్రామ ఇన్చార్జి సోమర నారాయణస్వామి తెలిపారు.మంగళవారం రాప్తాడు మండల పరిధిలోని గాండ్లపర్తి గ్రామంలోని రైతు సేవ కేంద్రంలో వేరుశనగ విత్తన కాయల కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులకు 30 కేజీల ప్యాకెట్లను పంపిణీ చేశారు.రైతులకు నాణ్యమైన విత్తన కాయలను అందిస్తున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీఈవో నలినాక్షి గ్రామ సర్పంచ్ నరేష్ టిడిపి నాయకులు గంగాధర్ రామకృష్ణ మనోహర్ నాయుడు రైతులు పాల్గొన్నారు.

# బాలకృష్ణ రియల్ హీరో..!

## ◆ ఆయన అభిమానిగా గర్వపడుతున్నా ◆ఎమ్మెల్యే దగ్గుపాటి





**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూన్ 10:** పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఒక రియల్ హీరో అని, ఆయన అభిమానికి నేను గర్వపడుతున్నానని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం క్లబ్ లో బాలక్రిష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. టీడీపీ నాయకులు, బాలకృష్ణ అభిమానులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అలాగే బాలక్రిష్ణ సంగీత స్వరాల కార్యక్రమాన్ని నిర్వహించారు. బాలయ్య పాటలతో కళాకారులు ఉర్రూతలూగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ నేను బాలక్రిష్ణకు చిన్నప్పటి నుంచి వీరాభిమానని.. కనీసం చిన్న ఆటోగ్రాఫ్ తీసుకుంటే చాలు జీవితం ధన్యం అనుకున్న రోజులున్నాయన్నారు. ఆయన వలనే నాకు ఎమ్మెల్యే సీటు వచ్చిందని.. అంతే కాకుండా ఆయన నాకోసం స్వయంగా అనంతపురం వచ్చి ప్రచారం చేశారన్నారు. నా నామినేషన్ కు ముహూర్తం కూడా పెట్టారని.. ఆయన పెట్టిన ముహూర్త బలం వలనే భారీ విజయం సాధించామన్నారు. ఆయనకు జీవితాంతం రుణపడి ఉంటానన్నారు. అసెంబ్లీకి వెళ్లిన తర్వాత ఆయన ఆశీర్వాదం తీసుకున్నానని.. ఆయన గట్టిగా ఆలింగనం చేసుకుని.. ఎలా ఉన్నావు ఎంత మెజార్టీ వచ్చిందన్నది తెలుసుకున్నారన్నారు. అప్పుడు ఆయన పెట్టిన ముహూర్తం గురించి చెప్పారన్నారు. ఒ?కప్పుడు నేను ఆటోగ్రాఫ్ తీసుకుంటే చాలు అనే స్థాయి నుంచి ఆయన్ని ఆలింగనం చేసుకునే స్థాయికి వచ్చానందుకు గర్వంగా ఉందన్నారు. ఆయన సినిమా ఈవెంట్ రిలీజ్ ని సక్సెస్ గా చేద్దామని చెప్పారని అది జరగకపోవడంతో మరి పిలిపించి మాట్లాడి 20 రోజుల్లోనే సక్సెస్ మీట్ గ్రాండ్ గా నిర్వహించామన్నారు. ఈ మధ్యకాలంలో అవార్డు వచ్చిందని చెప్పి విషెస్ చెప్పడానికి వెళ్లామని.. దూరంగా ఉన్న మా దగ్గరకు వచ్చి ఆప్యాయంగా పలుకరించారన్నారు. నిజంగా బాలక్రిష్ణ ఆయన రియల్ హీరో అని.. రాజకీయ, సినిమా, సేవా రంగాల్లో రాణించడం ఆనందంగా ఉందన్నారు. అనంతపురం నగరాన్ని గతంలో కన్నా భిన్నంగా అభివృద్ధి చేస్తున్నామని.. గతంలో ఉన్న ఎమ్మెల్యే కమీషన్ల కోసం పనులు చేశారని విమర్శలు చేశారు. త్వరలోనే ప్రజా సమస్యల పరిష్కారం కోసం.. ఒక కొత్త విధానాన్ని తీసుకొస్తున్నామని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు.


## ఘనంగా నందమూరి బాలకృష్ణ జన్మదినోత్సవ వేడుకలు

**హిందూపురం టౌన్- సూర్య వాస్తవం, జూన్ 10:** శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం పట్టణంలో టిడిపి నాయకులు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. హిందూపురం పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృహం వద్ద టిడిపి నాయకులు కార్యకర్తలు సమక్షంలో కేక్ కట్ చేసి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి నాయకుల సౌజన్యంతో రక్త



ధాన శిబిరం ఆరోగ్య శిబిరం పేదలకు అన్నదానం ప్రభుత్వ ఆసుపత్రిలో పాలు బ్రెడ్ పండ్లు పలాలు అందజేశారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ జన్మదిన సందర్భంగా పర్యావరణ పరిరక్షణ కోసం రోడ్లకు ఇరుపక్కల మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో టిడిపి ముఖ్య నాయకులు మున్సిపల్ చైర్మన్ డి ఈ రమేష్ కుమార్ పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్ మాజీ మున్సిపల్ చైర్మన్ జేవి అనిల్ కుమార్ మైనార్టీ నాయకులు ఆర్ ఎం షఫీ ఉల్లా కౌన్సిలర్లు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నందమూరి బాలకృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు





**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూన్ 10:** ఎంతోమంది క్యాన్సర్ బాధితుల ప్రాణాలు నిలుపుతూ, తన తండ్రి గౌరవ మర్యాదలను కాపాడుతున్న నందమూరి బాలకృష్ణ నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని జిరాఫీ గ్యాస్ మోదిన్ పేర్కొన్నారు. హిందూపురం ఎమ్మెల్యే, ఈ నటసింహం, పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా హైదరాబాద్ లోని బాలకృష్ణ నివాసంలో కలిసి అనంతపురం బాలకృష్ణ అభిమాన సంఘ జిల్లా అధ్యక్షుడు గౌస్ మోద్దీన్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిన్నటి రోజున అఖండ2 టీజర్ ద్వారా అభిమానులకు నూతన ఉత్తేజాన్ని ఇచ్చారని తెలిపారు. తండ్రి వారసత్వాన్ని పునికిపుచ్చుకొని నటనలోను, రాజకీయంలోనూ శైలిలో ముందుకెళ్తున్నారన్నారు. పద్మభూషణ్, అంతర్జాతీయ ఎన్టీఆర్ నేషనల్ అవార్డులను అందుకున్నారన్నారు. ఆయన ఇలాగే ప్రజలకు సేవ చేస్తూ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని గౌస్ మోద్దిన్ ఆకాంక్షించారు.

**ఆర్ ఏం ఎస్ షఫీ ఉల్లా ఆధ్వర్యంలో ...**

**హిందూపురం టౌన్-సూర్య వాస్తవం, జూన్ 10 :** పద్మభూషణ్ గ్రహీత నటసింహం నందమూరి తనయుడు హిందూపురం నియోజికవర్గం హ్యాట్రిక్ శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ పుట్టిన రోజు శుభ సందర్భమున రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ ఏం ఎస్ షఫీ ఉల్లా ఆధ్వర్యంలో హిందూపురం లోని ఎన్ టీ ఆర్ సర్కిల్ నందు ఒక పండుగ ల జరుపుకొని బాలయ్య చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేసి బ్రెడ్ బాదాం పాలు మామిడి పండ్ల పంపిణి చేసి నారు సుమారుగా ఒక 500 మందికి పంపిణి చేసి ఇలాంటి పుట్టిన రోజులు మన బాలయ్య మరెన్నో జరుపుకుని నిండునూరేళ్లు ఆరోగ్యంతో సుఖసంతోషాలతో ఉండాలని దేవుడికి మనసారా ప్రార్థనలు చేసి జై బాలయ్య జై బాలయ్య అని నినాదాలతో పుట్టిన రోజు జరుపుకున్నారు.

## బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి

**పామిడి -సూర్య వాస్తవం, జూన్ 10:** బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అంగన్వాడీ కార్యకర్త ప్రేమ కుమారి తెలిపారు. మంగళవారం రోజున పామిడి పట్టణంలోని ఎస్సీ కాలనీ అంగన్వాడి సెంటర్ లో కిషోరి వికాసం వేసవి సెలవులు ముగింపు కార్యక్రమంలో భాగంగా కిశోర బాలికలు, వారి తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. బాల్య వివాహాల నిర్మూలన , చట్టాలు, విద్య, హెల్దీ ఫుడ్ , రుతుక్రమం జాగ్రత్తలు, వారి హక్కుల గురించి తెలియజేశారు. తల్లులతో కిశోర బాలికలతో యోగాసనాలు వేయించారు. అనంతరం బాల్య వివాహాలు నిర్వహించమని కిశోర బాలికల తల్లులతో ప్రతిజ్ఞ కూడా చేయించారు. కిశోర బాలికలు కల్చరల్ ఆక్టివిటీస్ లో పాల్గన్నారు. అనంతరం బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో కిషోర్ బాలికలు పాల్గొన్నారు.



## గర్భిణులకు వైద్య పరీక్షలు తప్పనిసరి



**రాప్తాడు-సూర్య వాస్తవం, జూన్ 10:** గర్భవతులు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని డాక్టర్ శివకృష్ణ తెలియజేశారు. రాప్తాడు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా వివిధ గ్రామాల నుండి ఆశ కార్యకర్తలు తీసుకు వచ్చిన 75 మంది గర్భవతులకు వైద్య పరీక్షలు చేశారు. బి.పి,షుగర్,హెచ్.బి, యూరిన్ పరీక్షలు చేశారు. ప్రమాదకర గర్భవతులకు ప్రత్యేక పరీక్షలు నిర్వహించారు. గర్భవతులు క్రమం తప్పకుండా నెలసరి పరీక్షలు,పౌష్టిక ఆహారం, ఐరన్ మాత్రలు తీసుకోవాలని తెలియజేశారు. గర్భవతిలకు, వైద్య సిబ్బందికి అనంతపురం వాసులు పులిపాటి శ్రీకాంత్,పోసిన యోగేంద్ర పౌష్టిక ఆహార భోజనము ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ శివప్రసాద్ సూపర్వైజర్ అరుణ నరసింహ ల్యాబ్ టెక్నీషియన్ శ్రీధర్ బాబు,ఫార్మసీ ఆఫీసర్ మూర్తి, ఏఎన్ఎంలు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.ం

## ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**అనంతపురం, - సూర్య వాస్తవం, జూన్ 10:** అనంతపురం. శ్రీ సత్యసాయి జిల్లాల్లో నేడు, ఎల్లుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ సూచనల మేరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో.. ఉమ్మడి జిల్లాల ప్రజలంతా సరైన జాగ్రత్తలు తీసుకుని అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



## ప్రత్యేక అలంకరణలో రేణుక ఎల్లమ్మ

**పామిడి -సూర్య వాస్తవం,జూన్ 10:** పామిడి పట్టణంలోని విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్ ప్రక్కన వెలసిన నూతన రేణుక ఎల్లమ్మతల్లి నమ్మిన వారికి కొంగు బంగారమని, ప్రతి మంగళవారం భక్తాదులు విశేషముగా దూర ప్రాంతం నుంచి కూడా వచ్చుచున్నారు. పూజలు భజనలు చేస్తున్నారు. మొక్కలు నెరవేయడంతో ముడుపుల సమర్పించుకొనుచున్నారు. కమిటీవారైన రామేశ్వరమ్మ రంగనాయకులు రంగనాయకులు బెస్త సుబ్రహ్మణ్యం ఓబుళపతి ఓబులేసు తదితరులు దేవాలయాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారు. భక్తాదులో ప్రతి మంగళవారం పెద్ద ఎత్తున పాల్గొంటారు.



### సర్వభూపాల వాహనంపై

## శ్రీ కల్యాణ వేంకటేశ్వరుడు



**వడమాలపేట-సూర్యవాస్తవం, జూన్ 10:** అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి అభయహస్తం అలంకారంలో శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారు సర్వభూపాల వాహనంపై భక్తులను అనుగ్రహించారు. రాత్రి 7 గంటలకు వాహనసేవ ప్రారంభమైంది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. ఉదయం 9.30 – 11 గం.ల మధ్య స్నపన తిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం 04.00 – 4.30 గం.ల మధ్య కళ్యాణ మండపానికి శ్రీవారు వేంచేపు చేశారు. సాయంత్రం 4.30 – 6.30 గం.ల మధ్య శ్రీవారి ఆర్జిత కళ్యాణోత్సవం నిర్వహించారు. శుక్రవారం ఉదయం 8 గం.లకు పల్లకీలో మోహినీ అవతారంలో స్వామి వారు భక్తులను ఆశీర్వదించనున్నారు.

**జూన్ 11న గరుడ సేవ**

శుక్రవారం రాత్రి 7.30 గం.లకు గరుడ వాహనంపై శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి భక్తులను అనుగ్రహించనున్నారు. వాహన సేవలో డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ శ్రీవాణి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్, అర్చకులు, శ్రీవారి సేవకులు, భక్తులు పాల్గొన్నారు.



### టీటీడీ ఉద్యోగుల సమస్యలను

# నిర్దేశించిన సమయంలో పరిష్కరించాలి

**❖ టీటీడీ ఈవో జె. శ్యామల రావు**



**తిరుపతి – సూర్యవాస్తవం, జూన్ 10:** శ్రీవారి భక్తులకు సేవలు అందిస్తున్న టిటిడి ఉద్యోగుల సమస్యలను నిర్దేశించన సమయంలో పరిష్కరించాలని అధికారులను టిటిడి ఈవో శ్రీ జె. శ్యామల రావు అధికారులను ఆదేశించారు. టిటిడిలోని వివిధ శాఖల ఉన్నతాధికారులతో టిటిడి పరిపాలనా భవనంలోని సమావేశ మందిరంలో మంగళవారం ఈవో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, టిటిడి పరిధిలోని ఉద్యోగుల సమస్యలను నిర్దేశించిన సమయంలోను, ప్రభుత్వ పరిధిలోని అంశాలపై వారితో చర్చించి అనుమతులు తీసుకుని పరిష్కరించాలని సూచించారు. ఉద్యోగుల ఆరోగ్య సంక్షేమం కోసం ఎంప్లాయిస్ హెల్త్ కేర్ ఫండ్ కేటాయింపులోను, ఇతర అలవెన్స్ ల చెల్లింపులోను అలసత్వం లేకుండా పరిష్కరించాలని కోరారు. నిబంధనల ప్రకారం పదోన్నతులు, బదిలీలు, కారుణ్య నియామకాలు చేపట్టాలన్నారు. జీఎస్బీ, ఎస్వీ పూర్ హెూమ్, కే.టీ, వినాయకనగర్, రామనగర్ ప్రాంతాలలోని టిటిడి క్వార్టర్స్ లలో డ్రైనేజీ సమస్యలు, భవనాల లీకేజీలు, విద్యుత్ తదితర సమస్యలను తక్షణం పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే కేటాయించిన ఇళ్ల స్థలాలపై వివిధ శాఖల అనుమతులు విషయంలో సీనియర్ అధికారులతో కమిటీ వేసుకుని పరిష్కరించాలని సూచించారు. సదరు ప్రాంతాలలో రోడ్లు, కాలువలు, ఇతర ఇంజనీరింగ్, మౌళిక సదుపాయాలపై టిటిడి ఉన్నతాధికారులు చర్చించాలన్నారు. దిగువ స్థాయిలో ఉద్యోగుల సమస్యలపై నిరంతరం సీనియర్ అధికారులు చర్చించి పరిష్కరించాలని, ప్రభుత్వ స్థాయిలో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని టిటిడి అధికారులను ఈవో కోరారు. ఈ కార్యక్రమంలో టిటిడి జేఈవో వి. వీరబ్రహ్మం, సిఈ టివి సత్యనారాయణ, డిఎల్వో వరప్రసాద్ రావు, పలు శాఖల డిప్యూటీ ఈవోలు, తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

### కేసు నమోదు చేయడంలో

# అలసత్వం వహిస్తున్న పోలీసుల వైఖరి నశించాలి



**తిరుపతి – సూర్యవాస్తవం, జూన్ 10:** తిరుపతికీ కుతా వేటు దూరంలో ఉన్న తిరుమల నగర పంచాయతీ పరిధిలోని వేణుగోపాల కాలనీలో గత నెల 26వ తేదీ అర్ధరాత్రి ఇళ్ళలను కూల్చివేసిన వారిపై కేసు నమోదు చేయాలని 27వ తేదీ, 28వ తేదీ రెండుసార్లు ఫిర్యాదులు చేసిన కూల్చి వేసిన వారిని గుర్తించడంలో కూల్చివేతల ఉపయోగించిన జెసిబిలను ట్రాక్టర్ను సీజ్ చేయడంలో పోలీసులు తచ్చార%శీ% చేస్తున్నారని వారిపై వెంటనే కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని, రెవెన్యూ అధికారులు ఎంత నష్టం జరిగిందో దానికి సంబంధించిన వివరాలను రిపోర్ట్ పంపించాలని నేడు ఎమ్మార్వో కార్యాలయం వద్ద మరియు ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, నగర కార్యదర్శి కే వేణుగోపాల్ ఇరువురు మాట్లాడుతూ ఈ ఘటన జరిగి దాదాపు 20 రోజులు కావస్తున్న పోలీసులు రెవెన్యూ అధికారులు ఈ విషయంలో నిమ్మకు నిలిచినట్లు వ్యవహరిస్తున్నారు తప్ప ఈ సమస్యను పరిష్కరించాలన్న రీతిలో వ్యవహరించడం లేదని అన్నారు. 300 మంది రౌడీలు జెసిబి లు ట్రాక్టర్లతో ఇంత పెద్ద ఎత్తున కూల్చివేతలకు పాల్పడితే ఎంతవరకు ఈ సంఘటనపై పోలీసులు సీసీ ఫుటేజీలు ఆధారం చేసుకుని గుర్తించే అవకాశం ఉన్న నేటికీ అ పని చేయడం లేదు ఇంత పెద్ద సంఘటన జరిగితే దీనినే పరిష్కరించకపోతే ఇంక ఏమి భద్రత కల్పిస్తారని ఏమి ప్రశాంతత కాపాడుతారని ప్రశ్నించారు. రెవిన్యూ అధికారులు ఎంత నష్టం జరిగిందో ఎన్ని ఇల్లులు కూల్చివేశారు, ఎంతమంది నష్టపోయారో ఆ వివరాలను కూడా కనీసం ప్రభుత్వానికి పంపలేదంటే ఇంతకంటే ప్రజలకు వీరు ఏమి పని చేస్తారని అన్నారు. నిరసన అనంతరం ఎమ్మార్వో ను కలిసిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఆ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ వెంటనే దీనికి సంబంధించిన రిపోర్టును రాసి పంపుతానని చట్ట ప్రకారం పరిష్కరించుకోవాలి తప్ప ఈ రంగ దాడులు చెడు సరైన విధానం కాదని తెలిపారు. ఎమ్మార్వో కార్యాలయం నుండి ప్రదర్శనగా ఆర్డీవో కార్యాలయం వద్దకు చేరుకుని నిరసన తెలియజేసి ఆర్డీవో గారితో మాట్లాడిన సందర్భంగా కూడా ఆర్డీవో కోర్టులో ఉన్నదని ఇరు వర్గాలకు నోటీసులు పంపి ఈ సమస్యను పరిష్కారానికి కృషి చేస్తానని, ఎవరైతే దాడికి పాల్పడి ఇల్లలు కూల్చివేశారు వారిపై కఠిన చర్యలు తీసుకోవడానికి ఏవో ద్వారా పోలీసులకు కూడా రిపోర్ట్ రాసి పంపుతానని హామీ ఇచ్చారు. వెంటనే ఈ సమస్య పరిష్కారం కావాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనకు పూనుకుంటామని. సిపిఐ నాయకులు బండి చలపతి కే వైరాజ మద్దతునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు టి సుబ్రహ్మణ్యం, ఎం మాధవ్, మల్లికార్జునరావు, వెంకటేష్ శ్రీరాములు రిషి రెడ్డి శివమణి హరి సురేష్ నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.


# వైభవంగా శ్రీ గోవిందరాజస్వామివారి చక్రస్నానం





**తిరుపతి – సూర్యవాస్తవం, జూన్ 10:** తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన మంగళవారం చక్రస్నానం వైభవంగా జరిగింది. ముందుగా ఉదయం పల్లకీపై స్వామివారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించారు. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించారు. అనంతరం స్వామివారు ఊరేగింపుగా కపిలతీర్థంలోని ఆళ్వార్ తీర్థానికి చేరుకున్నారు. అక్కడ ఉదయం 8.00 – 9.30 గం.ల మధ్య స్నపనతిరుమంజనం అనంతరం వైభవంగా చక్రస్నానం నిర్వహించారు. ఆ తరువాత టీటీడీ పరిపాలనా భవనం ఎదుట గల పి.ఆర్.తోటకు వేంచేశారు. సాయంత్రం 4.30 – 6.00 గంటల మధ్య శ్రీవారి ఉభయ నాంచారులతో బంగారు తిరుచ్చి నందు చక్రత్తాళ్వార్ చక్రపల్లకీలో ఊరేగింపుగా పి.ఆర్.గార్డెన్స్ నుండి శ్రీ గోవిందరాజస్వామి వారి ఆలయానికి వేంచేస్తారు. అనంతరం రాత్రి 07.00 – 8.30 గం.ల మధ్య శ్రీవారి ఉభయ నాంచారులతో బంగారు తిరుచ్చినందు చక్రత్తాళ్వార్ లతో నాలుగు మాఢ వీధులలో ఊరేగింపుగా శ్రీ గోవింద రాజస్వామివారి ఆలయానికి చేరుకుంటారు. రాత్రి 8.40 – 9.30 గం.ల మధ్య ధ్వజావరోహణం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంతో శ్రీ గోవిందరాజస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, ఆలయ డిప్యూటీఈవో వి.ఆర్. శాంతి, ఏఈవో మునికృష్ణారెడ్డి, ఇతర అధికార ప్రముఖులు, శ్రీవారి సేవకులు, అధిక భక్తులు పాల్గొన్నారు.

## ముత్యపు కవచంలో మురిపించిన శ్రీ మలయప్ప







**తిరుపతి – సూర్యవాస్తవం, జూన్ 10:** తిరుమల శ్రీవారి జ్యేష్ఠాభిషేకంలో భాగంగా రెండో రోజు మంగళవారం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు ముత్యపు కవచం ధరించి నాలుగు మాడ వీధులలో విహరిస్తూ భక్తులను మురిపించారు. అంతకుముందు ఉదయం 6.30 గంటలకు శ్రీ మలయప్పస్వామివారు ఉభయనాంచారులతో కలిసి శ్రీవారి ఆలయంలోని సంపంగి ప్రాకారానికి వేంచేపు చేశారు. ఉదయం 8 గంటలకు ఆలయ అర్చకులు మరియు వేదపారాయణదారులు శాస్త్రోక్తంగా మహాశాంతి హెూమం నిర్వహించారు. అనంతరం ఉదయం 9 నుండి 11 గంటల వరకు శ్రీ మలయప్ప స్వామివారికి, దేవేరులకు అభిదేయక అభిషేకాన్ని కన్నులపండుగగా చేపట్టారు. సాయంత్రం శ్రీ మలయప్పస్వామివారికి ముత్యపు కవచ సమర్పణ వేడుకగా జరిగింది. అనంతరం సహస్రదీపాలంకార సేవలో స్వామి ముత్యపు కవచంలో భక్తులను అనుగ్రహించారు. కాగా సంవత్సరంలో ఒకమారు మాత్రమే ముత్యపు కవచాన్ని ధరించిన స్వామివారి ముగ్ధమనోహర రూపాన్ని చూసి భక్తులు తన్మయత్వం చెందారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, డిప్యూటీ ఈవో లోకనాథం, ఇతర అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

### కల్పవృక్ష వాహనంపై శ్రీ రాజమన్నార్

## అలంకారంలో శ్రీ ప్రసన్న వేంకటేశ్వరుడు





**తిరుపతి – సూర్యవాస్తవం, జూన్ 10:** అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం శ్రీ రాజమన్నార్ అలంకారంలో స్వామివారు కల్పవృక్ష వాహనంపై భక్తులను అనుగ్రహించారు. ఉదయం 8 గంటలకు వాహనసేవ ప్రారంభమైంది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. ఉదయం 9.30 – 11 గం.ల మధ్య స్నపన తిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం 04 – 4.30 గం.ల మధ్య కళ్యాణ మండపానికి శ్రీవారు వేంచేపు చేశారు. సాయంత్రం 4.30 – 6.30 గం.ల మధ్య శ్రీవారి ఆర్జిత కళ్యాణోత్సవం జరుగుతుంది. మంగళవారం రాత్రి 07.00 గం.లకు సర్వభూపాల వాహనంపై స్వామి వారు భక్తులను ఆశీర్వదించనున్నారు. వాహన సేవలో డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ శ్రీవాణి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్, అర్చకులు, శ్రీవారి సేవకులు,భక్తులు పాల్గొన్నారు.

### నాలుగో రోజు తెప్పపై విహరించిన

## శ్రీ పద్మావతీ అమ్మవారు

**❖ గజ వాహనంపై విహరించిన శ్రీ పద్మావతీ అమ్మవారు**





**తిరుచానూరు – సూర్యవాస్తవం, జూన్ 10:** శ్రీ పద్మావతి అమ్మవారి తెప్పోత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు మంగళవారం పద్మ సరోవరంలో శ్రీ పద్మావతీ అమ్మవారు. తెప్పపై ఐదు చుట్లు విహరించి భక్తులను అనుగ్రహించారు. ఇందులో భాగంగా ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి సహస్రనామార్చన, నిత్యార్చన, నిర్వహించారు. మధ్యాహ్నం 03.00 నుండి 4.30 గంటల వరకు స్వామి వారికి వేడుకగా అభిషేకం నిర్వహించారు. ఇందులోభాగంగా పాలు, పెరుగు, తేనె, చందనం, సుగంధ ద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు. సాయంత్రం 6.30 గంటలకు ఉత్సవమూర్తులను పద్మపుష్కరిణి వద్దకు వేంచేపు చేశారు. సాయంత్రం 6.30 నుండి రాత్రి 7.15 గంటల వరకు తెప్పోత్సవం వైభవంగా జరిగింది.

**గజవాహనంపై శ్రీ పద్మావతీ అమ్మవారు:** అనంతరం శ్రీ పద్మావతీ అమ్మవారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో గజ వాహనంపై ఊరేగి భక్తులను కటాక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ రమేష్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు చలపతి ఇతర ఆధికారులు, ఆలయ అర్చకులు, శ్రీవారి సేవకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## టీడీపీ బలోపేతానికి కృషి చేద్దాం

**- ఎర్రసానిపల్లి, కన్నెమడుగు టీడీపీ నూతన గ్రామ కమిటీలు ఎన్నిక**

**- అధ్యక్షులుగా రామూర్తి, సురేంద్ర**





**తంబళ్లపల్లి – సూర్యవాస్తవం, జూన్ 10:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మండలంలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయడానికి అందరం ఐకమత్యంగా శక్తి వంచన లేకుండా కృషి చేద్దామని మండలాధ్యక్షుడు రెడ్డెప్ప రెడ్డి అన్నారు. టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం టీడీపీ సీనియర్ నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో కన్నెమడుగు, ఎర్రసానిపల్లి నూతన గ్రామ కమిటీలను ఎన్నుకున్నారు. కన్నెమడుగు గ్రామాధ్యక్షుడుగా అర్. సురేంద్ర, ఉపాధ్యక్షుడుగా భూమి రెడ్డి, కార్యదర్శిగా శంకర్ రెడ్డి, ఎర్రసానిపల్లి టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా రామూర్తి నాయుడు,ఉపాధ్యక్షుడిగా విశ్వనాథ రెడ్డి, కార్యదర్శిగా కృష్ణమూర్తి,కోశాధికారిగా సుధాకర్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ.. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పురుషోత్తం, వీరాంజనేయులు, రాజంపేట పార్లమెంటు బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీవీ నగర్ నడివీధి గంగమ్మకు సారె

**- ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు**



**తిరుపతి – సూర్యవాస్తవం, జూన్ 10:** ఎస్టీవి నగర్ నడివీధి గంగమ్మకు సారె మంగళవారం ఉదయం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు సారె సమర్పించారు. అనంతరం అమ్మవారిని ఎమ్మెల్యే దర్శించుకున్నారు. ఎన్డీఏ కూటమి నాయకులు, స్థానికులు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. కాగా 19వ డివిజన్ పరిధిలోని శేషాద్రినగర్ నడివీధి గంగమ్మ ఆలయంలో జరిగిన పూజలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పాల్గొన్నారు. ఎన్డీఏ నాయకులు రాజా రెడ్డి, శ్రీహరి నాయుడు, బలరాం రాయల్, బన్నీరాజు, సురేష్, సురేఖ, యశోదా, జశ్వంత్, రవి, శ్రావణ్, ప్రభాకర్, ప్రదీప్, ఓం ప్రకాష్, మధు, కళావతి, రంగారెడ్డి, మౌళి తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఉజ్వల భవిష్యత్తుకు కిశోరి వికాసం




**తంబళ్లపల్లి – సూర్యవాస్తవం, జూన్ 10:** బాలికలు, మహిళల ఉజ్వల భవిష్యత్తుకు కిశోరి వికాసం కార్యక్రమం ఎంతగానో దోహద పడుతుందని మహిళా సంరక్షణ కార్యదర్శి భారతి, పోర్డ్ సంస్థ బాలల ఐక్యవేదిక నియోజకవర్గ కన్వీనర్ నరసింహులు అన్నారు. మంగళవారం మండలంలోని పలు అంగన్వాడీ కేంద్రాలలో కిశోరి వికాసం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. తంబళ్లపల్లి–1అంగన్వాడీ కేంద్రంలో కార్యకర్తలు ఉమా, సరస్వతి, కళావతి ఆధ్వర్యంలో కిశోర బాలికలు, పిల్లలు ఫ్లకార్డులు చేతబట్టి నినాదాలు చేస్తూ పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. రక్త హీనత, ఐరన్ లోపం వల్ల కలిగే నష్టాలు, రక్త హీనత నివారణ,ఆరోగ్యం, పోషణ తదితర వాటిపై అవగాహన కల్పించారు. పోర్డు సంస్థ బాలల ఐక్యవేదిక నియోజకవర్గం కన్వీనర్ నరసింహులు కళాజాత ప్రదర్శన, పాటల ద్వారా బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, బాలికల విద్యపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది కవిత, మహిళలు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )